# "తండ్రి - కుమారుని ప్రేమించుచున్నాడు" (5:19-47)

క్రీ. పూ. 49 ప్రాంతానికి, జూలియస్ సీజర్ రోములో బహు శక్తివంతుడగు మానవుడయ్యాడు. అతడు పట్టణంలో లేని రెండు సంవత్సరాలలో, సైన్యాధిపతిగాను పరిపాలకుడుగాను యుద్ధమాడే జాతులతో పోరాడుతూ ఆశ్చర్యకరమైన తన నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. తన రాజకీయ వ్యతిరేకతలకు దిగులుపుట్టేలా గాలు ప్రాంతంలో అతడు గడిపిన కాలం రోములో సీజరును బహు ఘనునిగా చేసింది.

రోమా సెనెట్‌చేత సీజరు రోమునకు పిలువబడినప్పుడు, తన శత్రువులు తనను నశింపజేయ చూస్తున్నట్టు అతడు ఎరిగియున్నాడు. తాను యింటికి తిరిగి రావాలంటే రూబికన్ నదిని దాటాలి, తన సైన్యాన్ని వెనుక వదలిపెట్టాలి. అనేక సంవత్సరాలుగా ఆ నది పరిపూర్ణమైన హద్దుగా పని చేసింది, సైన్యాధిపతులు ఎవరూ దాన్ని దాటించి తమ సైన్యాలను తీసికొని రారు. అతని శత్రువులకు మాత్రం వారి సైన్య బలం ఉంటున్నందున, రోముకు ఒంటరిగా రావడమంటే, మరణ దండనకు తిరిగి రావడమేనని సీజరుకు తెలుసు. అందువలన రూబికన్ నదిని దాటించి తన సైన్యాన్ని తరలించాలనే ధైర్యమైన నిర్ణయాన్ని సీజర్ తీసికొన్నాడు! "రూబికన్ సీజర్ దాటాడనే" వార్త (రోమా) పట్టణంలోనికి రాగానే, సివిల్ వార్ (అంతరంగ యుద్ధం) ఆరంభమయ్యిందని అందరికి తెలుసు. రోమా సెనెట్‌ను సవాలు చేస్తూ అతడు పని చేశాడు లేక చర్య తీసికొన్నాడు. అతని శత్రువులు త్వరలోనే పట్టణం విడిచి పారిపోయారు. రెండు నెలలలోనే జూలియస్ సీజర్ వ్యతిరేకతనంతటిని అణచివేసి ఇటలీనంతటిని తన ఆధీనంలోనికి తెచ్చుకున్నాడు. ఈ కథను బట్టి, "రూబికన్ దాటడం" అనే రద్దు చేయని తీర్మానాన్ని, మార్పు చేయబడని స్థిరమైన కార్యాన్ని వర్ణించడానికి నేటికి అది వాడుకలో ఉంది.

యోహాను సువార్త యొక్క ఈ పాయింటు మేరకు, యేసును గూర్చిన కథలను, ఆయన ప్రజలతో జరిగిస్తున్న పనులను గూర్చిన విశేషాలను చూచాం. ఆయన వారి బాధలనుండి బాగు చేసే ప్రేమను, వారి భగ్నమైన లేక విరిగిన హృదయాలను ఆదరించడం, జీవం వైపుకు ఆయన వారిని నడిపించడంలాటి సంగతులను చూడ నిష్టపడ్డాం. అయిదవ అధ్యాయపు ఆరంభంలో, యేసు ఒక కుంటివానిని స్వస్థపరచడంతో యూదా మత నాయకుల వ్యతిరేకతను తెచ్చుకున్నాడు. 5:19-47లో అలాటి గాథ ఏదీ ఉండదు. దానికి బదులు, ప్రభువైన యేసు స్వయంగా మాట్లాడుతున్న ఉపదేశ

భాగమది. మరో సంఘటన ఉన్న భాగాన్ని తెలుసుకోవాలన్న ఆలోచనతో దీన్ని మనం దాటవేయ కూడదు; ఎందుకంటె ఒక అతి ప్రాముఖ్యమైన సంగతి యిక్కడ జరుగుతుంది: యేసు "రూబికన్" దాటుతున్నాడు!

ఈ లేఖన భాగంలో, "ఇది రణరంగము" అని ఎల్లరకు ప్రకటించే ప్రతిపాదనలను యేసు చేస్తున్నాడు. ఈ అధ్యాయపు తొలి భాగంలో యేసు జరిగించిన దానిపై రేగిన దుమారాన్ని బట్టి ఆయన వెనుకంజ వేసి, యూదుల కోపాన్ని చల్లార్చేవాడే. దానికి బదులు, ఆవలివైపు సిలువ మరణం తన కొరకు వేచియున్నదని ఎరిగినవాడై "రూబికన్‌ను ఆయన దాటాడు." ఈ లేఖన భాగం సహజంగా మూడు భాగాలుగా విభజింపబడుతుంది. వాటన్నిటిలోను, యేసు ధైర్యమైన క్లెయిమ్స్ చేశాడు. అవి అధికారులను కోపభరితులనుగా చేశాయి, కడకు అవి ఆయన సిలువ మరణానికి దారితీశాయి.

## తండ్రితో ఉన్నవాడనని తన్ను గూర్చి చెప్పుకొనడం (5:19-23)

నేను ఎక్కువగా మా నాయనలా ఉంటాను, ప్రత్యేకించి నా కంఠ ధ్వనిలో, ఒక కృతజ్ఞతా దినాన, మంచి స్నేహితులలో కొందరు, సెలవు దినంలో మా తల్లిదండ్రులు అక్కడ ఉంటారని ఎదురు చూచి మా యింటికి ఫోన్ చేశారు, నేను ఫోనులో జవాబిచ్చాను. ఆ వైపునుండి "డర్లీ" అని పలకరించాడు (మా తండ్రి పేరు) "లేదు, నేను బ్రూస్‌ని" అని చెప్పాను. అనుకున్నట్టే, "బ్రూస్, నీవు మీ నాయనలా వినిపించావు" అని అతడన్నాడు!

మా స్వరాలు ఒకే రకంగా ఉండడం మాత్రమే కాదు, ఇటీవల మేము పలికే పలుకులు కూడా ఒకే రకంగా ఉంటున్నాయి. మా నాయన ఊరులో లేని ఒక వారం, ఈ మధ్య, మా తల్లి మా యింటిలో ఉంది. నేను చేసే ఏదో ఒక వ్యాఖ్య మీద నా భార్య మా అమ్మ ఒకరి ముఖాలు ఒకరు చూచుకొంటూ, "వీడు అచ్చంగా వాడి నాన్నలాగే" అంటాడని ఎన్నిసార్లు ఆ వారంలో వారనుకున్నారో! "అది భయపెట్టినట్టుంది, కదూ" అనే జవాబులు అలాటి మాటలను సాధారణంగా వెంటాడాయి.

నేను మా నాయన ఎలా ఒకే రకంగా ఉంటామో, అలాగే మేము వ్యత్యాసంగా కూడా ఉంటాం. మా నాయన ఇంజినీరు నేను సువార్తికుడిని. మా యిద్దరికి ఒక ఖాళీ మధ్యాహ్నపు వేళ దొరికిందనుకో, ఆయన ఏదైన బాగుచేస్తుంటాడు లేక ఏదైన కట్టుతూ ఉంటాడు, నేనైతే ఏదో ఒక పుస్తకం చదువుతూ ఉంటాను. మేమిద్దరం ఒకే రకంగా ఉన్నాం, అదే సమయంలో వ్యత్యాసంగా కూడా ఉన్నాం. తనకు తన తండ్రికి మధ్యగల బాంధవ్యాన్ని గూర్చి యేసు మాట్లాడింది వారిరువురి మధ్యగల పోలికలు – తండ్రి బిడ్డలకు మధ్య పోలికలవంటివి. సహజంగా మనం ఎదురు చూచే పోలికలేమీ ఉండవు.

దేవుడు తన తండ్రియని యేసు పలికినప్పుడు, ఆయన తన్ను గూర్చి తాను చెప్పుకొన్నది యూదా మత నాయకులు మండిపడేలా చేసింది. కుంటివానిని స్వస్థపరచిన దానివెంట, యేసు యొక్క వ్యతిరేకులు ఆయనను చంపజూచారు. "ఆయన విశ్రాంతి దినాచారము మీరుట మాత్రమేగాక, దేవుడు తన సొంత తండ్రి అని చెప్పి, తన్ను

దేవునితో సమానునిగా చేసికొనెను" గనుకనే వారు అలా తలపెట్టారు (5:18). అది వారిని మండిపడేలా చేసే ప్రతిపాదనయే కావచ్చు, కాని యేసు యొక్క సందేశానికిని, ఉద్దేశానికిని అది కేంద్రమైయుంది.

దేవుడు "తండ్రి"యని యోహాను సువార్తలో 122 సార్లు కంటె తక్కువగా చెప్పబడలేదు. యేసు దేవుని కుమారుడై ఉండడం అంటే, "తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో కుమారుడును దానిని ఆలాగే చేస్తాడని" ఆయన భావం (5:19). యేసు భూమిమీద ఉన్నప్పుడు, దేవునితో ఆయనకున్న బాంధవ్యం చాల సన్నిహిత మయ్యింది, ప్రేమపై ఆధారపడింది, సంపూర్ణ ఉత్తర ప్రత్యుత్తరాలతో కూడినదై ఉంది. నాకును నా తండ్రికిని గుర్తింపబడగల వ్యత్యాసాలు ఉండగా, ఆ తండ్రి కుమారులకు అట్టివి లేవు. ముగ్గురైయున్న దానిలో వారికి వ్యత్యాసమైన కర్తవ్యాలున్నా, వారు శీలమందు, దృఢ నమ్మకాలయందు, పనియందు, హృదయమందు ఒక్కటిగానే ఉన్నారు. అంటే, తండ్రి కుమారుల మధ్య తరాల బేధం ఉండదు!

తాము చేసే పనులలో తండ్రి కుమారులు ఒకే విధంగా ఉంటారని యేసు తెలియజేశాడు (5:19, 20). జీవాన్ని ప్రసాదించగల వారి సామర్థ్యంలోను (5:21), ఘనపరచబడు వారి యోగ్యతలోను వారు ఏకమైయుంటారు (5:23). ఈలాటి హక్కులు తనవని చెప్పుకొనడంలో దేవదూషణ ఉన్నట్టు యూదా మత నాయకులు తలంచారు మరియు యిలా చెప్పుకొనడమే కడకు యేసును సిలువకు మేకులతో బిగించేలా చేసింది. ఈ ప్రతిపాదనలు చేయడంలో, తన వ్యతిరేకులతో ఆయన ఆత్మ సంబంధమైన యుద్ధం ప్రకటిస్తున్నట్టు యేసుకు తెలుసు.

## దైవికమైన తన పనిని గూర్చి చెప్పుకొనడం (5:24-29)

5:24-29లో తనను తాను దేవుని కుమారునిగా ప్రత్యేకపరచుకొన్న ధైర్యంతో కూడిన రెండు సంగతులను యేసు చెప్పుకున్నాడు. మొదటిగా, తాను జీవము కలిగినవాడై, ప్రసాదించువాడై ఉన్నట్టు చెప్పుకున్నాడు.

> నా మాట విని నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు నిత్యజీవము గలవాడు; వాడు తీర్పులోనికి రాక మరణములోనుండి జీవములోనికి దాటియున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మృతులు దేవుని కుమారుని శబ్దము విను గడియ వచ్చుచున్నది, ఇప్పుడే వచ్చియున్నది; దానిని వినువారు జీవింతురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. తండ్రి యేలాగు తనంతట తానే జీవముగలవాడై యున్నాడో ఆలాగే కుమారుడును తనంతటతానే జీవముగలవాడై యుండుటకు కుమారునికి అధికారము అనుగ్రహించెను (5:24-26).

తండ్రి గొప్ప జీవదాతగా చూడబడినందున, అలా చెప్పుకొనడంలో "దేవునితో సమానునిగా చేసికొనినంత" అయ్యింది (5:18).

రెండవది, కాలాంతమందు తానే తీర్పు తీర్చనైయున్నట్టు ఆయన చెప్పుకున్నాడు:

> మరియు ఆయన మనుష్య కుమారుడు గనుక తీర్పుతీర్చుటకు (తండ్రి) అధికారము అనుగ్రహించెను. దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దము విని మేలుచేసినవారు జీవ పునరుత్థానమునకును కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు (5:27-29).

ఒకనాడు ఆయన శబ్దము మృతులైనవారిని "జీవ పునరుత్థానమునకును" లేక "తీర్పు పునరుత్థానమునకును" లేపునని ఆయన చెప్పుకున్నాడు (29 వ.).

యేసు తీర్పును ప్రస్తావించడమనేది మొదటి శతాబ్దపు శ్రోతలకు ఎలా దగ్గర కాలేదో అంటే, ప్రియంగా ఉండలేదో – అలాగే నవ తరపు శ్రోతలకు కూడా అది చేరువై ఉండదు. అంత్య తీర్పు అనే భావన సాధారణంగా సమాజంచేతను ఎక్కువ మంది క్రైస్తవులచేతను హేళన చేయబడుతుంది – ఎందుకంటే అది వినసొంపుగా ఉండదు. తీర్పును గూర్చి యేసు మాట్లాడినట్టు ఈ లేఖన భాగం మనకు గుర్తు చేస్తుంది. వాస్తవానికి, క్రొత్త నిబంధనలో దాఖలు చేయబడిన యితరులకంటె తీర్పును గూర్చి ప్రభువైన యేసు ఎక్కువగా మాట్లాడాడు. ఆయన బోధలోని ఈ భాగాన్ని త్రోసి పుచ్చడం ఒక ముఖ్యమైన సత్యాన్ని కాదనడం ఔతుంది. మరియు పరిశుద్ధమైన జీవితానికి ఉద్దేశం కలిగించడంనుండి మనలను మనం వేరుచేసికొనడం ఔతుంది. పైగా, కాలాంతానికి సంబంధించిన బోధ పొందిక లేనిదై ఉంటుంది, సంఘం యొక్క పనులకు తీవ్రత లేకుండా పోతుంది. తీర్పు దినంతో మనం అక్కరగలవారమై ఉండకపోయినట్లయితే, సువార్తను సముద్రాలు దాటి పంచుకునే వీలుండదు సరిగదా, కనీసం వీధులు దాటి పంచుకునే వీలుకూడా ఉండదు!

దైవికమైన పనిని గూర్చి ఆయన చెప్పుకొనడంలో ఆయన ఏమైయున్నాడో అనే విషయంనుండి ఆయన ఏమి చేస్తున్నాడో అనే దానిమీద ఒత్తి పలికినదానికి ఆయన శ్రోతలు నడిపింపబడ్డారు. తాను దేవుని కుమారుడని ఆయన చెప్పుకొన్నది దేవుని పనికి తన్ను అర్పణం చేసింది తన తండ్రి పనిని చేస్తున్నట్టు ఆయన చెప్పుకున్నప్పుడు, యేసు యూదా మత నాయకులను ఎదుర్కొంటునే ఉన్నాడు. దీని తరువాత, యిక వెనుకకు మరలేది ఉండదు!

## ఆయన సాక్ష్యం చెప్పుకొనడం (5:30-47)

యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని నీవు దేని ఆధారం మీద నమ్ముతావు? నీవు నీ విశ్వాసాన్ని గూర్చి కోర్టులో సాక్ష్యం చెప్పుమని నిన్ను పిలిస్తే, "నీవు ఎందుకు విశ్వసించావ్?" అనే ప్రశ్నకు నీవు ఏమి జవాబిస్తావు? "పట్టభద్రుల అంతస్థులో ఉన్న సందేహవాదుల లోకంలో మనం నివసిస్తున్నాం. పట్టభద్రుడు కానివాడు పనికిరాడు. లోకం యొక్క మిగుల కఠినమైన ప్రశ్నకు బదులివ్వ మనం సంసిద్ధులమై ఉండాలి" అని రవి జెకర్యా అనే నవీన అపోలజిస్ట్ (విశ్వాసం పక్షం పోరాడేవాడు) అన్నాడు.[1] కొందరు పేరుమోసిన (ప్రఖ్యాత) నాస్తికుల క్రింద చదవడానికి గాను కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో విజిటింగ్ స్కాలర్‌గా పని తీసికొనే విషయంలో అతని తీర్మానాన్ని గూర్చి అడిగినప్పుడు,

జెకర్యా ఈ క్రింది జవాబిచ్చాడు:

> ఇక్కట్లలో ఉన్న ప్రజలవైపు ఎక్కువ సువార్త పని జరిగించ తలపెట్టబడింది. దేవుని అవసరత యొక్క స్పర్శలేని అసంఖ్యాకులగు ప్రజలను మనం చేరేది ఎలా? రుజువు కాగల బలీయమైన వాదనలతో నేను ప్రత్యుత్తర మివ్వగలుగునట్లు మన కాలంలోని అతి ముఖ్యమైన నాస్తిక పండితుల క్రింద చదువగోరతాను. పండితులకు – యథార్థవంతుడైన సందేహవాదికి, నేను సువార్తికుడనై ఉండగోరతాను, సత్య దేవుని పూజింపని సంతోషి అని నేను వారిని పిలుస్తాను.[2]

మన లేఖన భాగంలో, దేవుని కుమారుడుగా తన గుర్తింపుకైన సాక్ష్యాలను యేసు ఉంచారు. మొదట, తండ్రియైన దేవుడే తనకు సాక్షిగా ఉన్నట్టు చెప్పాడు (5:32, 37). తరువాత, బాప్తిస్మమిచ్చు యోహాను యిచ్చిన సాక్ష్యం (5:33). యోహాను సాక్ష్యం నేడు మనకు అల్పమైనదిగా గోచరించవచ్చు. మొదటి శతాబ్దంలోనైతే, ఆనాటి బహు ప్రధానమైన వ్యక్తి యొక్క సాక్ష్యమై ఉండింది. అటు తరువాత, తాను చేస్తున్న అద్భుత కార్యాలే తాను దేవుని కుమారుడని సాక్ష్యమిస్తున్నట్టు యేసు సూచించాడు (5:36). లేఖనాలు యేసుని కుమారత్వానికి నాల్గవ సాక్ష్యమై ఉంది (5:39). ఇవన్నీ కలిసి తాను చెప్పుకొన్నదానికి బలీయమైన సాక్ష్యాలుగా ఉన్నట్టు యేసు చెప్పుకున్నాడు.

యూదా మత నాయకులు లేఖనాలను పరిశోధించింది లేఖనాల తుది గమ్యమైయున్న తనను కనుగొనలేక పోవడమనే శ్లేషార్థాన్ని ప్రభువు గుర్తించాడు: యేసు క్రీస్తు కొరకైన సాక్ష్యమే అది! జార్జియా, అలబామాలోని చర్చ్ బిల్డింగ్ ద్వారం వద్ద వ్రేలాడుతున్న పటాన్ని గూర్చి యిటీవల నేను చదివాను. ఆ పటం, యేసు యొక్క రూపచిత్రం, కొందరు కొరియా దేశపు సైనిక అధికారులచే బహూకరింపబడిందట. మంచి గొర్రెల కాపరి తన గొర్రెలను కాస్తున్నట్టు యేసు రూపాన్ని గుర్తించడానికి కేవలం ఒక చూపు దానిమీద వినియోగించి చిత్రకారుడు ఆ పటాన్ని గీచాడన్నట్టు అతడు గమనించగలడు! వీక్షించేవాడు ఆ చిన్న మాటలను చూడగలిగినంత సమీపానికి వచ్చినప్పుడు, ఆ పటాన్ని చూడగల సామర్థ్యాన్ని కోల్పోతాడు. యూదా మత నాయకులు చేయగలిగిన పని అదే! ఒక్కొక్క ప్రతిపాదనను వారు గొప్ప చేశారు. అది మొత్తం కలిసి దేనిని బయలుపరచడానికి కూర్చబడిందో దానిని వారు మరచిపోయారు!

తన పక్షంగా యేసు పిలిచిన చివరి సాక్షి మోషే (5:46). ధర్మశాస్త్రమిచ్చిన ఆ ఘనుడైనవానిని యేసుకు శత్రువైయున్నట్టు తన వ్యతిరేకులు చూడగా, "అతడు నన్ను గూర్చి వ్రాసెను గనుక మీరు మోషేను నమ్మినట్టయిన నన్నును నమ్ముదురు" (5:46). అంతకు మునుపు ఎట్టి సందేహమున్నా, యేసు ఈ విధంగా తన హక్కును గూర్చి చెప్పుకొనడంలో, "రూబికన్ దాటాడు." తండ్రియైన దేవుడు, బాప్తిస్మమిచ్చు యోహాను, తన సొంత కార్యాలు, లేఖనాలు, మరియు మోషేను గూర్చిన ప్రతిపాదనలను చేసిన తరువాత యేసు వెనుకకు తిరుగలేకున్నాడు!

## ముగింపు

నేడు అనేకులు సత్యాన్ని బలంగా సమర్థించరు. అతి పెద్ద సాంస్కృతిక శక్తి – బహుత్వము – పరిపూర్ణ సత్యమేదీలేదు ప్రతిదానిలోను రెలెటివిజం (అదో యిదో అనేదాని) వైపే పయనం. జనులందరు, మతాలన్నీ వాటి సొంత మార్గాల్లో సరియైనవేననేది దాని దృష్టి. మన పనేమంటే, యితరుల దృష్టిలో జీవితాన్ని చూచి, వారి భావాలను కూడా అంగీకరించడమేనని మనం చెప్పబడ్డాం. మనం చదివిన లేఖన భాగంలోనైతే, యేసు మన ప్రపంచంలోనికి కాలుపెట్టి, “నా ప్రజలు జనులందరిని గౌరవించాలి, ప్రజలందరిని ప్రేమించాలి, ప్రజలందరిని అర్థం చేసికొన వెదకాలి. ఏదియెలాగున్నా, కొన్ని సూత్రాలు మాత్రం రాజీచేయబడవు. కొన్ని సంగతులు సత్యమైనా దాన్ని గూర్చి ఎవడు ఏమనుకున్నా వాటిని సంపూర్ణ సత్యాలుగా ప్రకటింపవలసిందే” అనే సారాంశాన్ని తెలిపాడు.

“బైబిలు వివరణ యిచ్చేవారిలో రాకుమారుడైన” జి. కెంబెల్ మార్గన్ – ఈ లేఖన భాగాన్ని గూర్చి ఒకప్పుడు యిలా అన్నాడు: “మానవ స్థాయిలో, ఆ దినాన యేసు ఏమి చేశాడో, ఆ దినాన ఆయన ఏమి చెప్పాడో దానికి ఆయన తన ప్రాణం పెట్టవలసి వచ్చింది. వారు ఆయన్ను ఎన్నడు క్షమించలేదు”[3] దీన్ని మరోవిధంగా చెప్పాలంటే, యేసు అధ్యాయం 5లో “రూబికన్ దాటాడు.” ఆయనతో కూడ మనమును దాన్ని దాటడం కంటే ఏ తక్కువ చేయలేం.

---

సూచనలు

[1]Ravi Zacharias, “Reaching the Happy Pagans,” *Christianity Today* (14 November 1994), 18. [2]Ibid. [3]Leon Morris, *Expository Reflections on the Gospel of John* (Grand Rapids, Mich.: Baker Book House, 1988), 193.